

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్

సంగారెడ్డి

సిద్దిపేట

శనివారం 22 మార్చి 2025


# పదోతరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ

## కలెక్టర్ వల్లూరు క్రాంతి



- ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు
- వచ్చే నెల ౨ వరకు ౧౦వ తరగతి పరీక్షలు.
- ఎలాంటి అక్రమాలు, అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహించాలి.



మిగతా 4లో

# పరీక్షా కేంద్రాలను తనిఖీ : జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



మిగతా 4లో

- సౌకర్యాలను సమకూర్చాలి
- అవసరమైన ఔషధాలు అందుబాటులో ఉండాలి
- పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి
- విద్యార్థులకు అసౌకర్యం కలుగ రాదు



# పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్

- అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండాలి ఎలాంటి ఇబ్బంది రావద్దు





మిగతా 4లో

# కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్....మను చౌదరి...







సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని దుబ్బాక పట్టణంలో కొత్తగా కోర్టు కాంప్లెక్స్ నిర్మించడం కోసం కావలసిన స్థల అన్వేషణ జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరీ తో కలిసి జిల్లా జడ్జి సాయి రమాదేవి శుక్రవారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా జడ్జి మరియు జిల్లా కలెక్టర్ సంయుక్తంగా మాట్లాడుతూ... సుప్రీంకోర్టు కమిటి మేరకు కోర్టు కంప్లెక్ కి 4 ఎకరాల స్థలం కేటాయించాలని దీనివల్ల న్యాయం కోసం వచ్చే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. దుబ్బాక జిల్లా న్యాయ రెవెన్యూ మున్సిపల్ ఆర్ అండ్ బి ఇతర అధికారులందరూ కలిసి ఇదివరకు కేటాయించిన 1.32 ఎకరంలలో చుట్టూ ఉన్న ప్రభుత్వ భవనాలను అవసరమైన మేరకు ఆవరణ లో గల స్థలాన్ని కుదించడమో లేక ఇక్కడ నుండి మార్చడం జరిపి అన్ని విధాల అనుకూలమైన స్థలాన్ని న్యాయస్థానం అధికారులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సర్వే అధికారులు దీనికి సంబంధించిన పూర్తి ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి శాఖ వారు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారమే కోర్టు కాంప్లెక్స్ డిజైన్ ను రూపొందించాలని తెలిపారు. అతి త్వరలో స్థలాన్ని సేకరణ పూర్తి చేసి భవన నిర్మాణం ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ దుబ్బాక పట్టణంలోని పాత తహసిల్దార్ కార్యాలయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు . దుబ్బాక సమీకృత కార్యాలయ సముదాయాలను పరిశీలించి ఖాళీగా ఉన్న గదులలో ఇతర కార్యాలయాలకు కేటాయించేందుకు సంబంధిత అధికారులతో చర్చించాలని తాసిల్దార్ సంజీవ్ కి తెలిపారు.వీరి వెంట ఆర్డీఓ సదానందం, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తాసిల్దార్ సంజీవ్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్కోప్ లింక్ వర్కర్ హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామంలో లింక్ వర్కర్ స్కిమ్ హెచ్ఐవి సుఖ వ్యాధులు పై అవగాహన మరియు రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి ఒకరు చేసే రక్తదానం వల్ల నలుగురి ప్రాణాలు కాపాడవచ్చునే అంశంపై కొల్చారం గ్రామంలోని ప్రజల ఆరోగ్యం పట్ల వారి నుంచి బ్లడ్ శాంపిల్ తీసుకొని పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మానవ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న స్వచ్ఛంద సేవ సంస్థ నిరుపేదల దృష్టిలో ఉంచుకొని పేదరికంలో ఉన్నటువంటి ప్రజలను దృష్టిలో పెట్టుకొని కులమత భేదం లేకుండా వారి అభివృద్ధి మరియు ఆరోగ్యం పట్ల స్కోప్ చేయూతనిస్తుంది తెలంగాణలోని మూడు కొత్త జిల్లాలో లింక్ వర్కర్ పథకము అమలు చేయుచున్నది గ్రామీణ ప్రాంతంలో సుఖ వ్యాధులు మరియు హెచ్ఐవి నివారణకు అవసరమైన సమాచారము పరిజ్ఞానము నైపుణ్యాలతో ప్రమాదకరంగా ప్రవర్తన గల వ్యక్తులు మరియు వ్యాప్తి అవకాశాలు ఉన్న స్త్రీ పురుషులు దగ్గరకు వెళ్లి వారితో ప్రమాదకర ప్రవర్తనను కలిగించడం పట్ల అవగాహన కల్పిస్తున్న సమస్త స్కోప్ హెచ్ఐవి వ్యాపించే మార్గాలు మరియు హెచ్ఐవి ఏ విధంగా వ్యాపిస్తుంది సుఖ వ్యాధులు ఏ ఆర్ టి సేవలు టి బి వ్యాధులు గురించి ఉచిత పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్కోప్ వర్కర్స్ లావణ్య నవనీత కొల్చారం గ్రామస్తుల బ్లడ్ శాంపిల్స్ తీసుకొని పరీక్షలు నిర్వహించారు.

# నర్సారెడ్డి పాదయాత్రకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: గత బిఆర్ఎస్ పదేండ్ల పరిపాలనలలో ప్రజావ్యతిరేకతపై పోరుబాట చేపట్టిన సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి,రెండవ రోజు భారీ ఎత్తున పాదయాత్ర నిర్వహించారు.శుక్రవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి,అంక్షారెడ్డికి ఘన స్వాగతం పలికిన కుకునూరు పల్లి మండల కాంగ్రెస్ నాయకులు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకుడు రెడ్డమైన రవీందర్ మాజీ సర్పంచ్ ఐలం శివ జిల్లా బీసీ అధ్యక్షుడు కందూరి ఐలయ్య, మైనార్టీ అధ్యక్షుడు ఆబిద్,రాగం వెంకటేష్ ,రవి,తూ శ్రీకాంత్ రెడ్డి,కొంతం కరుణాకర్, తాదూరి రమేష్ భూపాల్ మండలలో వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## టేక్మాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనరసింహ సహకారంతో పలు ఆసుపత్రుల్లో చికిత్సలు చేసుకొని ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు మన ఆందోల్ నియోజక వర్గం లోని టేక్మాల్ మండలం లో చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.దమండలానికి" సీఎంఆర్ఎఫ్ చెక్కులు చెక్కులు మంజూరు ఇరవై ఐదు మంది లబ్ధిదారులకు మంజూరు అయినవి. ఈరోజు టేక్మాల్ లో రైతువేదికలో పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షుడు నిమ్మ రమేష్ గారు మాజీ అధ్యక్షులు సుబేదార్ మాని కిషన్ గారు జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ గారు మాజీ వైస్ ఎంపీపీలు మల్లారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి గ్రామ అధ్యక్షులు బత్తుల కిషోర్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్



డైరెక్టర్లు నరసింహారెడ్డి పాపయ్య రాజేష్ గౌడ్ సంగమేశ్వర్ మాజీ సర్పంచ్ రామచందర్. సక్రు సాగర్ నాగరాజు సాయ గౌడ్ మానయ్య మండలం కాంగ్రెస్ సీనియర్ మాణికిసన్ నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు.

# కొండాపూర్ లో విజయవంతమైన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం





రామాయంపేట మేజర్ న్యూస్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ, వి ఎస్ టి ఇండస్ట్రీస్ తూప్రాన్ వారి సహకారంతో... మల్లారెడ్డి హాస్పిటల్ సూరారం మేడ్చల్ జిల్లా వారి సౌజన్యంతో కొండాపూర్ గ్రామంలోనీ గ్రామ పంచాయతీ భవనంలో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ ఆరోగ్య శిబిరమును మనోహరాబాద్ ఎంపీడీవో కృష్ణమూర్తి ప్రారంభించారు.. గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది.. రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఆరోగ్య శిబిరంలను నిర్వహిస్తూ పేదలకు సేవలు అందించడం పట్ల ఎంపీడీవో హర్షం వ్యక్తం చేశారు జిల్లా ఉప వైద్యాధికారి జ్ఞానేశ్వర్, మనోహరాబాద్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, సిహెచ్ ఓ బాల నరసయ్య, వి ఎస్ టి కంపెనీ అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ గోపికృష్ణ తదితరులు వైద్య శిబిరాన్ని సందర్శించారు.. మల్లారెడ్డి హాస్పిటల్ ప్రత్యేక వైద్య బృందం గ్రామానికి చేరుకొని ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించింది.. అంతేకాకుండా రోగులకు ఉచితంగా మందులను



పంపిణీ చేశారు. ఈ వైద్య పరీక్షల్లో సుమారు 170 మంది వరకు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షలు నిర్వహించిన వారిలో డాక్టర్లు మణికంఠ, ఖ్యాతి ,సంజన, రాకేష్ దంత పరీక్షలు నిర్వహించారు, సాయికిరణ్, యశస్విని లు నరాలకు సంబంధించిన కీళ్ల నొప్పులు, దగ్గు ,దమ్ము రోగులను పరీక్షించారు. ఈ కార్యక్రమం లో మెదక్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర సభ్యులు సింగం శ్రీనివాసరావు, కార్యదర్శి టి.సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జి.శ్రీనివాస శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పి.దామోదర్ రావు,దేమేయాదగిరి, మద్దెల సత్యనారాయణ, సభ్యులు తోట శ్రీనివాస్ గుప్తా,వి. సతీష్ రావు తో పాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కొల్చారం తై బజార్ దక్కించుకున్న బ్యాటరీ నగేష్



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రం కొల్చారం లో ప్రతి సంవత్సరం నిర్వహించే తై బజార్ వేలం పాట శుక్రవారం రోజున మండల ఎంపీడీవో కృష్ణవేణి కొల్చారం సెక్రటరీ అంజయ్య సమక్షంలో నిర్వహించిన వేలం పాటలో సార సుదర్శన్ బ్యాగరి నగేష్ అక్రమ్ మహేశ్వర్ రెడ్డి కుమ్మరి నాగరాజు సాకలి శీను వేలం పాటలు ముందుగా 5000 రూపాయలు పంచాయతీ కార్యాలయంలో డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొన్నారు 60 వేల రూపాయలు సారా సుదర్శన్ పాట పాడగా బ్యాగరి నగేష్ 61,000 పాడి వేలం పాటలు తై బజార్ ను దక్కించుకున్నారు ప్రతి సోమవారం మార్కెట్ కు వచ్చే రైతుల దగ్గర 10 20 రూపాయల టికెట్ ఇచ్చి డబ్బులు వసూలు చేసుకోవాలని నిజమా నిబంధనలు తెలియజేశారు.

# జిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## రాగి అంబలి పంపిణీ కార్యక్రమం విజయవంతం



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగలిగిద్ద మండల పరిధిలో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుల్జపు మచ్చేందర్ సూచన మేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన అంబలి పంపిణీ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది గ్రామ ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఫౌండేషన్ ప్రతినిధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగలిగిద్ద మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగిశెట్టి, ఫౌండేషన్ ప్రతినిధులు పరశురాం రెడ్డి, శ్రీనివాస్ సాగర్, తుకారం, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా హార్వెస్టర్లు నడిపితే కఠిన చర్యలు తప్పవు ఎస్సై పరశురాం



మిరుదొడ్డి,మేజర్ న్యూస్: ప్రమాదకరమైన పరిస్థితులలో హార్వెస్కర్లు రోడ్లపై ఇష్టారీత్యా నడిపినట్లయితే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని మిరుదొడ్డి ఎస్సై పరశురాం శుక్రవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. పంటలు కోతకు వస్తున్న సమయం కాబట్టి చాలామంది తమ యొక్క హార్వెస్టర్లు హర్వెస్టర్ కటింగ్ పార్ట్ ను హార్వెస్టర్ కి ముందు భాగంలో బిగించుకొని ప్రమాదకరమైన పరిస్థితులలో రోడ్లపై రోడ్డు పూర్తిగా ఆక్రమించి నడిపిస్తున్నందున ఇరుకైన రోడ్డు వద్దకాని ప్రమాదవశాత్తు కానీ ఎవరైనా హర్వ్బర్ కటింగ్ పార్ట్ కి గుద్దుకున్నట్లయితే దాని పదునైన కత్తెర్లు కుచ్చుకొని మరణించే అవకాశం ఉందన్నారు. హార్వెస్టర్ యజమానులందరూ సంబంధిత పంట వద్దకు వెళ్లిన తర్వాతనే అట్టి హార్వెస్టింగ్ పార్ట్ ను వెనకాల బిగించుకొని అక్కడికి వెళ్లిన తర్వాత మాత్రమే పంట కటింగ్ నిమిత్తం ఉపయోగించి తరువాత రోడ్ల మీదికి వచ్చే సమయంలో వాటిని హార్వెస్టర్ వెనకాల బిగించుకొని ఎవరికి అసౌకర్యం కలగ కుండా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు . సూచనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా ప్రమాదకరంగా రోడ్లపై హార్వెస్టర్లు నడిపినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కెసిఆర్ అవినీతి, అక్రమాలపై సర్కార్ దర్యాప్తు చేపట్టాలి

**- ప్రజా సమస్యలపై మాట్లాడని కేసీఆర్ ను గవర్నర్ బర్తరఫ్ చేయాలి - కెసిఆర్ ఫాంహౌజ్ వీడి నిండా ముంచిన నిర్వాసితులను ఆదుకోవాలి : కాంగ్రెస్ పోరు బాటలో సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి**

గజ్వేల్ మేజర్ న్యూస్ : మాజీ సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం దర్యాప్తు చేపట్టాలని, ప్రజలకు అందుబాటులో ఉండని, అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని ఆయనను గవర్నర్ వెంటనే బర్తరఫ్ చేయాలని కోరారు. పోరు బాటలో భాగంగా శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గం లోని కోడకండ్లలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట కలెక్టరేట్ నుండి ప్రారంభమైన పోరుబాట ర్యాలీ గవర్నర్ కార్యాలయం వరకు ఉంటుందని, అయితే ప్రజా సమస్యలు పట్టని, మల్లన్న సాగర్ నిర్వాసితులను నిండా ముంచిన కెసిఆర్ కు బుద్ధి చెప్పడమే లక్ష్యంగా భారీ కార్యకర్తల ర్యాలీతో పోరుబాట చేపట్టినట్లు స్పష్టం చేశారు. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు అసెంబ్లీలో లేవనెత్తకుండా కెసిఆర్ తప్పించుకు తిరుగుతున్నట్లు ఎద్దేవా





చేశారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలను ఆదర్శ కాలనీ అన్న కెసిఆర్, హరీష్ రావు అక్రమాల ఫలితంగా జనం చస్తే బొంద పెట్టేందుకు కూడా స్థలం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితుల సమస్యలపై మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాయగా, మరి వారి సమస్యలు అసెంబ్లీలో ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు. ప్రాజెక్టుల నిర్మాణం, పరిహారం చెల్లింపు, ప్లాట్ల కేటాయింపు, ఇండ్ల నిర్మాణాల్లో అక్రమాలు బయటపడతాయనే భయంతో ముంపు బాధితుల సమస్యలు లేవనెత్తడంలేదని అన్నారు. గజ్వేల్ లో కమిషన్లు వచ్చే భవన నిర్మాణాలు తప్ప పేదలకు ప్రయోజనం జరిగే పనులేమీ లేవని తెలిపారు. గజ్వేల్ పరిధిలో రూ కోట్ల అభివృద్ధి జరిగిందని టిఆర్ఎస్ అంటుం0డగా, రింగ్ రోడ్డు నిర్మాణం ఎందుకు నిలిచిందని విమర్శించారు. ముఖ్యంగా రాష్ట్రంలో అధికారం కోల్పోయినా కేటీఆర్, హరీష్ రావులకు అహంకారం తగ్గలేదని ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులు, స్పీకర్, గవర్నర్లను కూడా వారు అసభ్య పదజాలంతో దూషించడం వదల లేదని ఆరోపించారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా15 నెలలుగా అందుబాటులో లేని కేసీఆర్ ఇప్పటివరకు రూ 58 లక్షలు జీత బత్యాలు పొందినట్లు చెప్పారు. ఇక్కడి సమస్యలు పరిష్కరించకుండా ఆయన జీతభత్యాలు ఎలా తీసుకుంటారని నిలదీశారు. అభివృద్ధి పేరిట కెసిఆర్ చేసిన అప్పులు, వడ్డీలకే రాష్ట్ర ఆదాయం సరిపోతుండగా, కడుపు చేత పట్టుకొని వచ్చిన నిర్వాసితులను బిఆర్ఎస్ గద్దలు వదలక పోవడం దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి రవాణా ఖర్చుల పేరిట రూ 50 వేలు చొప్పున ఎవరికిచ్చారో...? చెప్పాలని, ఈ విషయంలో సుమారు రు 20 కోట్లు దండుకున్నట్లు పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్, అప్పటి కలెక్టర్ వెంకట్రా%శీ%రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు చేసిన తప్పిదాలను కాంగ్రెస్ పై నెట్టడం సిగ్గుచేటని, నిర్వాసితులను నిండా ముంచిన బిఆర్ఎస్ నేతలకు వారి ఉసురు ముడుతుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి పేరిట నాలుగైదు శాతం వడ్డీకి ఎన్నో సంస్థలు అప్పులు ఇస్తుండగా, కెసిఆర్ 11 శాతం వడ్డీకి అప్పులు తెచ్చి కమిషన్ల కోసం కాంట్రాక్టర్లకు దోచిపెట్టిండని తెలిపారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని పక్కదారి పట్టించిన కేసీఆర్ , కేటీఆర్, హరీష్ రావులకు పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వ%శీ% గజ్వేల్ నియోజకవర్గానికి కెసిఆర్ రూ 100 కోట్ల రుణమాఫీ చేయగా, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ రు 237 కోట్ల రుణ మాఫీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మడుపు భూంరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొనగారి రాజు, కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు అంజి యాదవ్, జంగం రమేష్ గౌడ్, , అస్గర్, అజహర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ ఏహ ఎం పథకాన్ని రెగ్యులరైజ్ చెయాలి

**- ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి - కనీస వేతనాలు నెలకు రు. 26,000/- లు అమలు చేయాలి : సి ఐ టి యు జిల్లా కోశాధికారి జి భాస్కర్**

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ రామక్కపేట పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్లకు. సి ఐ టి యు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఆషా వర్కర్లు వినతిపత్రం అందజేశారు.అనంతరం సి ఐ టి యు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లడుతూ దేశంలో జాతీయ ఆరోగ్య మిషన్ స్టీరింగ్ గ్రూప్ దేశంలోని ఆశా కార్మికులు చేస్తున్న వివిధ పనులకు ప్రోత్సాహకాలను పెంచడానికి ఆమోదం తెలిపిన ఈ కేంద్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.దేశవ్యాప్తంగా సుమారు 10,09,000 మంది ఆశా కార్యకర్తలు అందరూ మహిళలు నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలిపారు. ఆషాలకు తగిన భద్రతా సౌకర్యాలు లేకుండా మహమ్మారి సంక్రమణ వ్యాధుల వ్యాప్తి చెందుతున్నప్పుడు తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలలో పనిచేస్తున్న ఆశా కార్మికులను ఉద్యోగులు లేదా కార్మికులుగా గుర్తించడం లేదని విమర్శించారు. ఆశాలకు సామాజిక భద్రత ఆరోగ్య బీమా చివరికి ప్రసూతి సెలవులు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ( ఐ ఎల్ సి ) సిఫారసు ప్రకారం ఆశాలను కార్మికులుగా గుర్తించాలి కనీస వేతనాలు సామాజిక భద్రత పెన్షన్ చెల్లించటంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు.కనీస వేతనాలు నెలకు రూ.26,000/- లుగా నిర్ణయించి పెంచాలని ఆశా వర్కర్లను గ్రేడ్ మూడవ ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని ఎన్ ఎచ్ ఎం కోసం బడ్జెట్ కేటాయింపులను పెంచాలని డిమాండ్ చేశారు.వేతనంతో కూడిన ప్రసూతి సెలవు,20 రోజుల క్యాజువల్ సెలవు వైద్య సెలవులను తప్పనిసరిగా ఇవ్వాలని



రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ అమలు చేసి సీనియారిటీ ప్రాతిపదికన ఆశ వం-ర్లను పదోన్నతి కల్పించాలని విధుల నిర్వహణ కోసం ఆశ వర్కర్లకు స్కూటర్ ఇవ్వటం తో పాటు అయ్యే ప్రయాణ ఖర్చులను చెల్లించాలని డిమాండ్ చేశారు.డిజిటలైజేషన్ కోసం మంచి నాణ్యమైన టాబ్ లు డేటా ప్యాక్ నెట్వర్క్ ఇవ్వటంతో పాటు సరైన శిక్షణను అందించాలని నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని ఆశా వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లెని యెడల పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆషా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల శ్యామల భారతమ్మ అనిత లత శారద సంతోష చంద్రకళ బాబాయి శోభ నాగరాణి మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి పై ఎంపీడీవో కు ఫిర్యాదు

మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని ధర్మారం గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ పై పలువురు గ్రామస్తులు శుక్రవారం ఎంపీడీవో రామ్మోహన్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో గత నెల రోజులుగా చెత్త డాక్టర్ తింపడం లేదని నీటి సమస్యను పరిష్కరించడం లేదని గ్రామ సమస్యలపై ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో రామ్మోహన్ కు అందజేయడం జరిగిందన్నారు. తాము ఇచ్చిన ఫిర్యాదు పై ఎంక్వయిరీ చేయించి సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీడీవో రామ్మోహన్



తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంగరం శేఖర్ రెడ్డి, నాగిళ్ల యాకోబు, మాజీ సర్పంచ్ చిలుముల బాలయ్య, మాజీ సర్పంచ్ మొగుల లక్ష్మారెడ్డి, బొంగరం బుచ్చిరెడ్డి, బొల్లం సుందర ముత్యం, కొండూరు భూపతి, బొల్లం దానియేలు, చిలుముల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం ఎంపీడీవో గా రఫిక్ ఉన్నిసా



కొల్చారం మేజర్ న్యూస్: కొల్చారం మండలం ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన రఫిక్ ఉన్నిసా ఇంతకుముందు పెద్ద శంకరంపేటలో విధులు నిర్వహించిన రఫిక్ ఉన్నిసా అక్కడినుంచి బదిలీపై వచ్చి కొల్చారంలో బాధ్యతలు స్వీకరించారు ప్రజలకు అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా తమకు తెలియజేయాలని తెలిపారు గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే ఎంపీడీవో ఆఫీస్ లో వచ్చి తెలియజేయాలని తెలిపారు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది రఫిక్ ఉన్నిసా ఎంపీడీవో కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : 10 వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రాయికోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాయికోడ్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షలో విద్యార్థులు చదువుపై దృష్టి సారించి 100% ఉత్తీర్ణత ఫలితాలను సాధించి పై చదువులను లక్ష్యంగా పెట్టుకొని సమాజంలో అత్యున్నత స్థాయిలో ఉండాలని ఆయన అన్నారు. చదువుతోపాటు నేటిసమాజంలో సంస్కారం కలిగి ఉండాలని అన్నారు. చదివిన చదువు వ్యర్థం కాకుండా ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని సూచించారు. ఏ మార్గాన వెళితే ఎలా ఉంటుందో మీకు విద్యాభ్యాసాన్ని అందించిన గురువుల సలహాలు,సూచనలు తీసుకోవాలన్నారు. ఈయొక్క కార్యక్రమంలో రాయికోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## సిఎం అర్ ఎఫ్ చెక్కు అందజేత



రాయికోడ్, న్యాల్కల్ సూర్య మేజర్ న్యూస్ సిఎం సహాయ నిధి నిరుపేదలకు ఒక గొప్ప వరంలాంటిది.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి శ్రీనివాస్ రెడ్డి అని తెలిపారు న్యాల్కల్ మండలంలోని బసంత్ పూర్ గ్రామానికి చెందిన గుణపురం లక్ష్మప్ప కు లబ్ధిదారునికి సిఎం సహాయనిధి చెక్కు మంజూరు కావడం జరిగింది ఈయొక్క చెక్కును శుక్రవారం నాడు లబ్ధిదారునికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా అందజేయడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిది అనేది బడుగు..బలహీన వర్గాల వారికి, నిరుపేద కుటుంబీకులకు ఎంతో చేయుతనిస్తుందన్నారు.అనారోగ్యంగా ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిది ఆపదలో ఉన్న వారికి ఆదుకుంటుంది అన్నారు.ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రుల చుట్టూ తిరిగి ఆర్థికంగా బలహీన పడిన మాకు సిఎంఅర్ఎఫ్ చెక్కును అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.

## పదోతరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ : కలెక్టర్ వల్లూరు క్రాంతి

● ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ● వచ్చే నెల 2 వవరకు 10వ తరగతి పరీక్షలు.
● ఎలాంటి అక్రమాలు అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహించాలి.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంగారెడ్డి పట్టణంలోని రిషి పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. నేటి నుండి వచ్చేనెల 2 తేదీ వరకు సంగారెడ్డి జిల్లాలో పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. జిల్లాలో 122 పరీక్ష కేంద్రాలు, 22 వేల 423 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ విద్యార్థులకు కల్పించిన సదుపాయాలు పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి అక్రమాల అవకతవకలకు తావు లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలలో నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా



అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు మరోసారి కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ : జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి

✦ సౌకర్యాలను సమకూర్చాలి ✦ అవసరమైన ఔషదాలు అందుబాటులో ఉండాలి
✦ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి ✦ విద్యార్థులకు అసౌకర్యం కలుగ రాదు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పదవ తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య హై స్కూల్, ఎస్ ఆర్ కే డిజి హై స్కూల్, పారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటుచేసిన పదవ



తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రశ్న పత్రాలు ఎన్ని గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరాయి, ఏమైనా సమస్యలు ఉన్నాయా హాజరు శాతం తదితరు వివరాలను పరీక్షల నిర్వహణ అధికారులను అడిగి



తెలుసుకున్నారు. త్రాగునీరు, విద్యుత్, సెక్యూరిటీ, ఫర్నిచర్, మెడికల్ క్యాంపు తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం అయినందున పరీక్ష రాస విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని పరీక్ష కేంద్రాలలో చల్లని త్రాగునీరు, ఫ్యాను, ఓఆర్ఎస్ ప్యాకెట్లతోపాటు అవసరమైన ఔషధాలు, మరుగుదొడ్లు తదితర అన్ని సౌకర్యాలను సమకూర్చాలని, ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రామస్వామి ఉన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్

◆ అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండాలి ఎలాంటి ఇబ్బంది రావద్దు



కొల్చారం మేజర్ న్యూస్ : కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్ఈరోజు నుండి పదవ తరగతి పరీక్ష లు ప్రారంభం అయిన నేపథ్యంలో శుక్రవారం.కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. విద్యార్థులు తొలి రోజంతటి ఉత్సాహంతో మిగిలిన అన్ని పరీక్షలను కూడా సమర్థవంతంగా వ్రాయాలని ఆకాంక్షించారు. అలాగే పరీక్షలు నిర్వహణ నిబంధనలను పకడ్బందీగా పాటించాలని అధికారులను ఆదేశించారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. మిగిలిన పరీక్షలు విద్యార్థులు .ఏ విధమైన ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో వ్రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో భద్రత, పర్యవేక్షణ, విద్యార్థులకు తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, టాయిలెట్ సదుపాయాల ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు 10402 హాజరు కావాల్సి



ఉండగా, 10,373 మంది హాజరయ్యారని, వివిధ కారణాల చేత 29 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు.

## కుండీలలోకి కొత్త మొక్కలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రభుత్వ ఐటీఐ వరకు ఉన్న కుండీల్లో మున్సిపల్ అధికారులు శుక్రవారం కొత్త మొక్కలను నాటారు. గత ఏడాది నాటిన మొక్కల్లో సగానికి పైగా ఎండిపోవడంతో, వాటి స్థానంలో తాజాగా మొక్కలు నాటాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి దృష్టికి వెళ్లడంతో, వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్కు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ సూచనల మేరకు ఎండిపోయిన మొక్కలను తొలగించి, కొత్త మొక్కలను నాటే పనిని మున్సిపల్ అధికారులు పూర్తి చేశారు. పట్టణంలో హరిత వాతావరణాన్ని మెరుగుపర్చేందుకు మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవికాలం ఉన్నది కాబట్టి నాటిన ప్రతి మొక్క పెరిగేలా ఎండిపోకుండా నీటి పారుదల, సంరక్షణ చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## అధిక సాంద్రత పద్ధతిలో

### ప్రత్తి సాగు పై అవగాహన సదస్సు



రాయపోల్, మేజర్ న్యూస్: రాయపోల్ మండల కేంద్రంలో రైతు వేదికలో అధిక సాంద్రత పత్తి సాగు పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి - రాధిక ఆ హాజరై మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో చీడ పీడల యాజమాన్యం గురించి చేపట్ట వలసిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు తెలిపారు. అదేవిధంగా ఎరువుల యాజమాన్యం మరియు మొక్క ఎదుగుదల నియంత్రకాలైన మెపిక్వాటుక్లోరైడ్(చమత్కార్) దాని యొక్క ఉపయోగాలు మరియు రైతుల సందేహాలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా . నల్కర్ ,కీటక శాస్త్ర నిపుణులు అయిన డా . రవి , అగ్రానమీ శాస్త్రవేత్త ప్రతాప్ రెడ్డి రైతులకు అధిక సాంద్రత ప్రత్తి సాగు పై అవగాహన కల్పించారు. ఈ ఈకార్యక్రమం లో గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్, మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు రజిత , కవిత, ప్రవీణ, కె వి కె యంగ్ ప్రొఫెషినల్స్,రాశి విత్తన బృందం మరియు రైతులు పాల్గొన్నారు . గ్రామంలో రైతులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేటలో ఓ మోస్తారు వర్షం



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేటలో శుక్రవారం సాయంత్రం దాదాపు 20 నిమిషాల పాటు ఓ మోస్తారు వర్షం కురిసింది.. మధ్యాహ్నం వరకు ఎండ ఎక్కువగా ఉండటంతో ఎండ వేడిమికి గురైన ప్రజలు సాయంకాల సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది.. వాతావరణం చల్లబడడంతో పాటు దాదాపు 20 నిమిషాల పాటు ఉరుములు మెరుపులతో కూడిన ఓ మోస్తారు వర్షం కురిసింది.. పెద్ద శంకరంపేట లోని పాత గ్రామపంచాయతీ వార్డులో మురికి నీరు రహదారిపై పొంగిపొర్లడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఒకసారిగా వాతావరణం చల్లబడడంతో ప్రజలకు కొంతమేర ఉపశమనం కలిగిందని పలువురు పేర్కొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

## ● మున్సిపల్ అధికారులు మిషన్ భగీరథ సిబ్బందితో కలెక్టర్ సమీక్ష

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా , నిరంతరంగా శుద్ధమైన త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ ఇంజనీర్లు, మున్సిపల్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. శుక్రవారం మిషన్ భగీరథ ఇంజనీర్లు , మున్సిపల్ కమిషనర్లతో కలిసి పట్టణం లోని డ్రైవర్స్ కాలనీ లోగల మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్ద సమీక్ష సమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు ముఖ్యంగా వేసవిలో నీటి ఎద్దడి



సమస్య ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి కాలంలో నీటి అవసరాలకు అనుగుణంగా తగినన్ని వాటర్ ట్యాంకులను సిద్ధం చేయాలని సూచించారు. అంతేకాకుండా, ప్రత్యామ్నాయ నీటి వనరులను ఉపయోగించి పట్టణం , గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సరఫరాను నిరంతరంగా కొనసాగించాలని ,జిల్లా లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు . పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన నీరు అందించడమే కాకుండా, నీటి వృధాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అమృత జల్ 2.0 పథకం కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలో డ్రైవర్స్ కాలనీ లోగల మిషన్ భగీరథ పంప్



హౌస్ పరిశీలించారు. పట్టణ ప్రజలకు ప్రతి రోజు తాగునీరు సరఫరా చేసే విధానాన్ని , రాజంపేట ఫిల్టర్ బెడ్ను సందర్శించి వాటర్ క్లీనింగ్ ప్రక్రియ, నీటి నిల్వ వివరాలను అడిగితెలుసుకున్నారు . మిక్సింగ్, క్లోరినేషన్ ప్లాంట్ల నిర్వహణపై సమగ్ర అవగాహన కలిగివుండాలని అన్నారు . సంగారెడ్డి పట్టణంలో సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేకంగా, వేసవి కాలంలో పట్టణ పరిశుభ్రతను మె- రుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటి సరఫరాతో పాటు పట్టణంలోని పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపర్చేందుకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పనులను వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్ , ఈ ఈ విజయలక్ష్మి , మునిసిపల్ కమిషనర్ ఎస్ సి వి కె చవాన్ , మునిసిపల్ డిప్యూటీ ఇంజనీరింగ్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ , పబ్లిక్ హెల్త్ అధికారి కృష్ణ మోహన్ , ఏ ఈ రఘువీర్ , అద్దికారి అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు : పోలీస్ కమీషనర్.అనురాధ

## ● ఎస్కార్ట్ ఉండాలి ● పెట్రోలింగ్ నిర్వహించాలి ● జిల్లా వ్యాప్తంగా 79 పరీక్షా కేంద్రాలు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలను పోలీస్ కమీషనర్ అనురాధ శుక్రవారం రోజున క్షేత్రస్థాయిలో పలు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలో పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్ ఆర్ కే టెక్నో స్కూల్ తదితర పరీక్ష కేంద్రాలను ఆమె పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 79 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆనంద నిలయం ను సందర్శించిన : జిల్లా కలెక్టర్.మను చౌదరి

## ✦ స్వాగతం పలికిన పూజారులు ✦ శాలువాతో ఘనంగా సన్మానం ✦ వృద్ధులతో సంభాషణ వసతులపై ఆరా కష్టపడి చదవాలి ✦ క్రమశిక్షణను పాటించాలి ✦ కంప్యూటర్ నాలెడ్జ్ పెంచుకోవాలి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా పరిధిలోని కొండపాక లోని ఆనంద నిలయమును జిల్లా కలెక్టర్ మను చౌదరి శుక్రవారం రోజున సందర్శించారు. ముందుగా ఆనంద నిలయం సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని చేరుకోగా ఆలయ పూజారులు స్వాగతం పలికారు అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కి పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు శాలువా, పూలదండతో జిల్లా కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద నిలయంలో ఆవాసం ఉ ంటున్న వృద్ధుల గదులను, పరిసరాలను, వసతులను, డైనింగ్ హాల్ ను పరిశీలించి వృద్ధులతో సంభాషించి వారు ఆనంద నిలయంలో పొందుతున్న సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆనంద నిర్ణయం లోని బాలసధనంలో చిన్నారులు ఉండడానికి గల సౌకర్యాలను పరిశీలించి చిన్నారులతో సంభాషించి వారు భవిష్యత్తులో ఏం కావాలో అడిగి తెలుసుకుని భవిష్యత్తులో ఏ ఏ రంగాలలో విజయం సాధించాలన్న ఇప్పటినుండి కష్టపడి చదవాలన్నారు. క్రమశిక్షణ పాటిస్తూ వార్తాపత్రికల పఠనం చేయాలన్నారు, కంప్యూటర్ నాలెడ్జ్ పెంచుకోవాలని అన్నారు. ఒక కంప్యూటర్ ను విద్యార్థులకు అందిస్తానని తెలిపారు. ప్రధాన రహదారి నుండి ఆనంద నిలయం వరకు రోడ్డు నిర్మించాలని ట్రస్ట్ సభ్యులు కోరడంతో తాత్కాలిక గ్రావెల్ రోడ్డు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ ఇఇ గజ్వేల్ చిరంజీవికి సూచించారు. ఈ కార్యక్రమంలో కొండపాక తహసిల్దార్



దిలీప్ కుమార్, ఎంపీడీవో, ఆనంద నిలయం ట్రస్టు సభ్యులు తదితరులు ఉ న్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన ఎంపీడీవో




మద్దూరు/మేజర్ న్యూస్: మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మద్దూర్ ఎంపీడీవో రామ్మోహన్ పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం సందర్భంగా గ్రామ ప్రజలు ఎండలో పనులు చేసుకుని వచ్చేవారు దాహం తీర్చుడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఈ చలివేంద్రాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీర రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, అంగన్వాడి టీచర్ జ్యోతి, నిర్మల, ఆశా కార్యకర్తలు యశోద, కవిత, కనకలక్ష్మి, ఐకెపి సి ఏ జయమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థుల సందడి



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద శుక్రవారం విద్యార్థుల సందడి నెలకొంది. ఉదయం 8 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు రావడం కల్పించింది. మొదటిసారిగా పబ్లిక్ పరీక్షలు రాస్తూ ఉండడంతో ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. 8: 30 గంటల తర్వాత విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి పంపించారు. జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు తెలుగు పరీక్ష ప్రశాంత వాతావరణంలో ముగిసిందని జిల్లా విద్యాధికారి (డీఈవో) వెంకటేశ్వర్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు 122 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 22,410 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా, 22,370 మంది విద్యార్థులు పరీక్ష రాశారని, 40 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వెల్లడించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని డీఈవో పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఏ విధమైన ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, మిగతా అన్ని పరీక్షలు కూడా ఇలాంటి ప్రశాంత వాతావరణంలోనే పూర్తవుతాయని డీఈవో ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రశాంతంగా 10 వ తరగతి పరీక్షలు ప్రారంభం



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేటలో శుక్రవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.. రెండు కేంద్రాలలో మె- ొత్తం కలిసి 389 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి వెంకటేశం తెలిపారు.. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూట తొంబై ఐదు మంది విద్యార్థులకు గాను 193 మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరయ్యారని... ఇద్దరు విద్యార్థులు వేరాజరైనట్లు... జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 1094 మంది విద్యార్థులకు గాను 193 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని ఒకరు పరీక్షలకు గైర్హాజరు అయినట్లు ఆయన వివరించారు.

### ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం రెండవ దశ దరఖాస్తు గడువు ఈనెల 31 తేదీ వరకు

# ప్రధానమంత్రి ఇంటర్నె షిప్ పథకం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: భారత ప్రభుత్వం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు అందించే ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం రెండవ దశ దరఖాస్తు గడువు ఈనెల 31 వరకు అనగా తేదీ:-31-03-2025 వరకు పొడగించారు ఈ పథకంలో ని ముఖ్యంశాలు ఈ ఇంటర్న్ షిప్ కి ఎంపికైన విద్యార్థులకు నెలవారి భత్యం 5000 రూపాయలు మరియు ఒకేసారి 6000 మంజూరు చేయబడతాయి 12 నెలల ఇంటర్న్ షిప్ కాలవ్యవధిలో కనీసం 6 నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుంది ఈ ఇంటర్న్ షిప్ ద్వారా వాస్తవ ప్రపంచ అనుభవాన్ని పొందగలుగుతారు మరియు ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకుంటారు, ఇప్పటికే దాదాపు 3 లక్షలకు పైగా దరఖాస్తులు సమర్పించబడ్డాయి.

ఈ ఇంటర్న్ షిప్ పథకానికి కావలసిన అర్హత ప్రమాణాలు: 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారై ఉండాలి కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదు 10th,12th, ఐటిఐ పాలిటెక్నిక్ డిప్లమా డిగ్రీ పూర్తయి ఉండాలి గత సంవత్సర కుటుంబ ఆదాయం ఎన్ని లక్షల లోపు కలిగి ఉండాలి దరఖాస్తు చేయు విధానం:pminternship.mca.gov.in పోర్టల్ సందర్శించి లాగిన్ చేయండి మీ ఆసక్తులు ఆధారంగా వివిధ రంగాలలో అవకాశాలను గరిష్టంగా 5 ఇంటర్న్ షిప్ లను ఎంచుకోండి క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మీ దరఖాస్తులను సమర్పించండి యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి మరియు వారి భవిష్యత్తును సురక్షితముగా ఉంచుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోండి సహాయం కోసం సంప్రదించండి 1800 116090 టోల్ ఫ్రీ లేదా pminternship.mca.gov.in ని సందర్శించండి ఈ కింద అందించిన లింకుల ద్వారా వీడియోల రూపంలో మీరు పూర్తి దరఖాస్తులు ప్రక్రియను చాలా వివరంగా పొందవచ్చు. 1. ప్రొఫైల్ క్రియేషన్ (ఇంగ్లీష్)-https://www. Youtube.com/watch? vRCRUpp_wivo0. 2. ప్రొఫైల్ క్రియేషన్ హిందీ-%https://www. Youtube.com / watch?vRWrCEpQ6BzNU,3. అభ్యర్థి అప్లికేషన్ ఇంగ్లీష్-https://www. Youtube.com/watch?vRtWRODZVbhoE,4. అభ్యర్థి అప్లికేషన్ ? vR0VCbbGfEVbAఅందరం కలిసి ప్రచారం చేద్దాం మరియు మన యువత భవిష్యత్తును తీర్చిదిద్దరంలో సహాయం చేద్దాం"10వ తరగతి 12వ తరగతి డిగ్రీ ఐటిఐ పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చు.

# నాసిరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్లపై అధికారులు చర్యలు తీసుకోవాలి

### పేట ప్రజలందరికీ మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందించాలి : నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలో. అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు చేపట్టిన సిసి రోడ్డు పనులు నాసిరకంగా ఉ న్నాయని వీటికి సంబంధించి న ఆర్ అండ్ బి జిల్లా అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు.. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 80 లక్షల రూపాయలతో అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా మీదుగా పాలకేంద్రం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు సరిగ్గా చేయకపోవడంతో సిసి రోడ్డు కుంగి పోయిందన్నారు.. దీంతో ఒకలారి సైతం సిసి రోడ్డుపై దిగబడిన సంఘటన జరిగిందన్నారు.. అయినప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని నాణ్యమైన సీసీ రోడ్డును నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.. పెద్ద శంకరంపేటలోని అన్ని వార్డులకు మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందించాలన్నారు.. రహదారి పనుల వల్ల మిషన్ భగీరథ కు సంబంధించిన పైప్ లైన్ సైతం లీకేజీలు కావడంతో పలు కాలనీలకు తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు.. వెంటనే ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు.. ఆర్ అండ్ బి అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవడంతో పాటు నాణ్యమైన రహదారి నిర్మించాలని.. మిషన్ భగీరథ పైప్లైన్ పనులను వెంటనే బాగు చేయించి ప్రజలకు తాగునీటిని అందించాలని ఆయన పేర్కొన్నారు.

# హుడా భూములు,ప్రభుత్వ భూముల్లో అక్రమ రిజిస్ట్రేషన్ల పేరిట బడా బిల్డింగుల,ఓ పరిశ్రమ నిర్మాణాలు

***- 42, 44 సర్వే నెంబర్లలో జోరుగా బడా బిల్డింగుల నిర్మాణాలు***

***-ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న బిల్డర్లు : ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి***

జిన్నారం మేజర్ న్యూస్:హుడా భూములను 712 చట్టం ప్రకారం ఎమ్మార్వో లేదా ఆర్డిఓ రిజిస్ట్రేషన్ చేయడానికి వీలులేదని ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన బొల్లారంలో మాట్లాడుతూ... బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములు, హుడా భూముల్లో జోరుగా కమర్షియల్ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపించారు. హుడా భూములకు సంబంధించి తాసిల్దార్ కానీ, ఆర్డీవో కానీ ఎలాంటి



రిజిస్ట్రేషన్ చేయడానికి వీలు లేదన్నారు. హుడా భూములు హుడా అధికారులే రిజిస్ట్రేషన్ చేయాలని ఆయన తెలిపారు.712 చట్టం ప్రకారం వారు రిజిస్ట్రేషన్ చేయడం అనేది బూటకమే కాకుండా చట్ట విరుద్ధమన్నారు. చట్టం ప్రకారం వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు కానీ, హుడా భూములు మాత్రం వ్యవసాయ భూములు కావని స్పష్టం చేశారు. స్థానికంగా హుడా భూములు రెవెన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ ఎలా చేశారో తెలుపాలని అన్నారు. ప్రభుత్వ భూమి జీవో 59 ప్రకారం 600 గజాలు,730 గజాలు,4,840 గజాలు రిజిస్ట్రేషన్ చేసుకొని పత్రాలను సృష్టించి బహుళ అంతస్తులు కమర్షియల్ నిర్మాణాలు చేపడుతుండడం చర్చనీయాంశంగా మారింది అని అన్నారు. రెవెన్యూ అధికారులు 59 జీవో ప్రకారం వేల గజాలు బడా బాబులకు రిజిస్ట్రేషన్ ఎలా చేశారో స్థానిక ప్రజలకు తెలుపాలని ఆయన డిమాండ్ చేశారు.స్థానికంగా 42, 44 సర్వే నెంబర్లలో కొందరు వ్యక్తులు







అక్రమంగా బహుళ నిర్మాణాలను నిర్మించి 59 జీవో కింద రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. భారీ బిల్డింగులను నిర్మించి కమర్షియల్ గా లబ్ధి పొందాలని ఆలోచనతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఈ బహుళ అంతస్తుల నిర్మాణాలపై కూడా ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు, స్థానిక మున్సిపల్ కమిషనర్ విచారణ జరిపి సర్వే చేసి స్పందించి తగు విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### షాహిద్ నగర్, గట్టుపల్లి,లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో

**సీసీ రోడ్డు పనులు ప్రారంభం**



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్: వట్టిపల్లి మండలంలోని షాయద్నగర్, గట్టుపల్లి ,గ్రామంలో, ఎన్ఆర్ఈజీఎస్ ,నిధులతో సిసి రోడ్డు శుక్రవారం ప్రారంభించినారు. సిసి రోడ్డు నిర్మాణానికి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, అనుమతితో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, రమేష్ జోషి, ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి పత్రి విట్టలు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, హబీబ్ ,నాగయ్య, దిగంబరావ్ ,యువ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కార్యకర్తలు రామయ్య, నరసింహారెడ్డి, పీరు నాయక్, వెంకట్రావు, బీరయ్య , నర్సయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# మొదటిరోజు ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్ష



రాయపోల్ మేజర్ న్యూస్: రాయపోల్ మండలంలో శుక్రవారం ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. మండలంలోని 2పరీక్ష కేంద్రాల్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయన్నారు. మొత్తం 411 మంది విద్యార్థులకు గాను 409 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని పేర్కొన్నారు. బేగంపేట్ పరీక్ష కేంద్రంలో ఒక విద్యార్థి పరీక్షకు గైరాజర్ అయ్యారు, రాయపోల్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం లోని ఒక విద్యార్థి గైరాజర్ అయ్యారని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రభుదాస్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు, పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం హర్షనీయం

## - మందకృష్ణ మాదిగ అన్న పోరాట ఫలితం

## - అంబేద్కర్ అవార్డు గ్రహీత ఎర్రోళ్ల రవి



కొండాపూర్ మేజర్ న్యూస్: 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం చారిత్రాత్మక విజయం అని అంబేద్కర్ అవార్డు గ్రహీత ఎర్రోళ్ల రవి తెలిపారు. అన్న మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల పోరాట ఫలితమే నేటి ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం అర్శించదగ్గ విషయమని అన్నారు. అసెంబ్లీలో ఏకగ్రీవంగా వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయడంలో ప్రభుత్వ ప్రతిపక్ష అన్ని రాజకీయ పార్టీల ఏకాభిప్రాయంతో బిల్లు ఆమోదం పొందినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ఆస్టర్ డీఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు రూ.2.5 లక్షల మందుల పంపిణీ

**● వయోవృద్ధుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి ● ఆస్టర్ డీఎం మార్కెటింగ్ విభాగాధిపతి రవికుమార్**






హైదరాబాద్,మేజర్ న్యూస్: మన దేశంలో వృాఎద్ధుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని, వారి ఆరోగ్యంపై దృాఎష్టిసారించి, వారి అవసరాలు తీర్చడం చాలా ముఖ్యమని ఆస్టర్ డీఎం హెల్త్కేర్ సంస్థ మార్కెటింగ్ విభాగాధిపతి రవికుమార్ అన్నారు. ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి, ఆస్టర్ డీఎం ఫౌండేషన్ల ఆధ్వర్యంలో సికింద్రాబాద్లోని ఆర్కే ఫౌండేషన్ ఓల్డేజ్ హోంలోని వృాఎద్ధులకు రూ. 2.5 లక్షల విలువైన మందులు, సర్జికల్ పరికరాలను గురువారం అందజేశారు. సపోర్ట్ ఫర్ జేరియాట్రిక్ కేర్ కార్యక్రమంలో భాగంగా ఈ వితరణ చేశారు. శ్రీనివాస సమాజసేవ ఛారిటబుల్ ట్రస్టు భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెంగల్రెడ్డి తెలిపారు. అండదండలు అంతగాలేని నిరుపేద వృాఎద్ధులకు ఇలాంటి సాయం ఎంతైనా అవసరమని,వారికి రోజువారీ ఆహారం అందించడంతో పాటు వారి ఆరోగ్య విషయాలను కూడా పట్టించుకోవాలని, ఇందుకు ఇలాంటి దాతృాఎత్వ కార్యక్రమాలు ఎంతగానో సహాపడతాయని ఆర్కే ఫౌండేషన్ ప్రతినిధులు కృాఎతజ్ఞత వ్యక్తం చేశారు.



# అరణ్య సంరక్షణ పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

## అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ, శిబిరం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ మరియు వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో అంతర్జాతీయ అటవీ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ప్రముఖ జాతీయ పర్యావరణ వేత్త, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. శిలాజ ఇంధనాల వినియోగం వాతావరణ కాలుష్యం వల్ల భూతాపం పెరిగిపోతుందని మరోవైపు అడవుల నరికివేత భూసారం తగ్గడం వంటివి అధికమవుతూ పరిస్థితి తీవ్రతను పెంచుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛమైన గాలి, నీరు, ఔషధాలు, కలప ఉత్పత్తులు మనకు అడవుల నుంచే లభిస్తాయని అన్నారు. అడవుల సంరక్షణ కొరకు మార్చి 21న అంతర్జాతీయ అటవీ దినోత్సవం జరువుకుంటామని వివరించారు. జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృాఎద్ధి మండలి సలహాదారులు లైన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పండ్లు, కాయలు, విత్తనాలు మరియు అటవీ జంతువులతో సహా ఆహార భద్రతను అందించడంలో అడవులు కీలక పాత్ర వహిస్తున్నాయని నొక్కి చెప్పారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ.. అటవీ నిర్మూలన కారణంగా మనం ప్రతి ఏటా 10 మిలియన్ హెక్టార్లను కోల్పోతున్నామని మరియు దాదావు 70 మిలియన్ హెక్టార్లను మంటల వల్ల ప్రభావితం చేస్తున్నామని ఉదాహరణలతో వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీ మాట్లాడుతూ.. అడవులను పరిరక్షించుకొనడంలో యువకులు, విద్యార్థులు కీలకపాత్ర వహించి భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ శ్రీ కె రామ్ గోపాల్ రెడ్డి అధ్యక్షత వహిస్తూ అడవుల సంరక్షణ కొరకు ప్రతి ఒక్కడు ప్రతి ఒక్కరు పాటుపడి కాలుష్య రహిత సమాజాన్ని స్థాపించడంలో ప్రముఖ పాత్ర వహించాలని సూచించారు. ఈ సందర్భంగా నగర ప్రముఖ వైద్య నివుణురాలు డాక్టర్ ఊహ ముల్పూరు మాట్లాడుతూ.. అడవులు అడవుల వల్ల అడవులు ఏ విధంగా ఉపయోగపడతాయో తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ కార్యదర్శి హిట్టా ఉదయశ్రీ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేతపట్టి అడుగుల పరిరక్షణకై నినాదాలు ఇస్తూ అడవుల ప్రాముఖ్యతను వివరిస్తూ రా భారీ ర్యాలీని నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యూనిట్ వన్ టూ త్రీ ఫోర్ లు మన భవిష్యత్తు తరాల కోసం పచ్చదనాన్ని ప్రోత్సహిద్దాం, ప్రకృాఎతిని కాపాడుకుందాం అంటూ ప్రతి ఒక్కరూ గ్రీన్ ఇండియా కోసం కృాఎషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమములో కోఆర్డినేటర్ జి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకంద్వారా అర్హులైన ఎస్సీ విద్యార్థులు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి-ఆర్. కోటాజీ

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకంద్వారా అర్హులైన ఏస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకోసం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుని,ఉన్నత విద్యను అభ్యసించేందుకు హైదరాబాద్ జిల్లాకు చెందిన అర్హులైన విద్యార్థులనుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా ఏస్సీ కులాల అభివృద్ధి ఉప సంచాలకులు ఆర్. కోటాజీ ఓ ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్కోసం అర్హతగల విద్యార్థులు ఈనెల 20వ తేదినుంచి మే నెల19వ తేది వరకు తమ వెబ్సైడ్లో నమోదు చేసుకోవాలని,దరఖాస్తు చేసుకునేందుకు మే,19 చివరి తేది అని ఆయన పేర్కొన్నారు. ఈ పథకంలో దరఖాస్తు చేసుకునేందుకు ఆదాయ ప్రమాణాలు,కుటుంబం (విద్యార్థి ,తల్లిదండ్రుల) ఆదాయం 5లక్షల లోపు ఉండాలని, అన్ని మూలలనుంచి సంవత్సరానికి ఉండాలన్నారు. అర్హతగల దేశాల్లో యు.ఎస్.ఏ.,కెనడా, జర్మనీ,ఫ్రాన్స్,యు.కె.,సింగపూర్,జపాన్,దక్షిణ కొరియా,అస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. స్కాలర్షిప్ గ్రాంటుకోస రూ. 20లక్షల వరకు లేదా అడ్మిషన్ లేటర్ ప్రకారం ఏది తక్కువైతే అది, వన్ -వే ఏకనామిక్ టిక్కెట్,వీసా ఛార్జీలు ఉంటాయని, ఈ పథకంలో ఒక కుటుంబంనుంచి ఒక్కరికి మాత్రమే అర్హులన్నారు. గ్రాడ్యుయేషన్లో 60శాతం ,జిఆర్ఈ/జిఎంఏటి,ఇంగ్లీషులో ప్రావీణ్యత పరీక్షలో అర్హత స్కోర్ ఉండాలని ఆయన చెప్పారు.

# త్వరలో న్యూవెంకటేశ్వరనగర్లో బాక్స్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తాం

## కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్:న్యూవెంకటేశ్వ ర నగర్ కాలనీలో బాక్స్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనాయని, త్వరలో ఈ పనులు ప్రారంభం అవుతాయని గౌతం నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తెలిపారు. శుక్రవారం ఆమె గౌతంనగర్ డివిజన్ పరిధిలోని న్యూ వెంక టేశ్వర నగర్ లో పాడైపోయిన పవర్ బోరుకు తన సొంత నిధులతో మరమ్మతులు చేయించి, ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేర కు గౌతంనగర్ డివిజన్ లోని అన్ని కాలనీల లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడు తున్నట్లు చెప్పారు. అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృాఎషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు,కాలనీవాసులు పాల్గొన్నారు

# ఒబెసిటీ సమస్యపై పోరాటం

## ప్రపంచ ఒబెసిటీ దినోత్సవం సందర్భంగా అవగాహన



హైదరాబాద్, మేజర్,న్యూస్: ప్రపంచ ఒబెసిటీ దినోత్సవాన్ని పురస్కరించుకొని, హైదరాబాద్ బ్లూ హాస్పిటల్కు చెందిన ప్రముఖ బెరియాట్రిక్ సర్జన్ డాక్టర్ వేణుమాధవ్ దేశగాని , ఒబెసిటీని కేవలం జీవనశైలికి సంబంధించిన సమస్యగా కాకుండా ఒక దీర్ఘకాలిక వైద్య స్థితిగా గుర్తించి దానిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రపంచ ఒబెసిటీ దినోత్సవాన్నీ పురస్కరించుకొని, విస్తృాఎతమవుతున్న ఊబకాయ మహమ్మారిపై అవగాహన కల్పించడానికి, ప్రచారం చేయడానికి చర్యలు చేపట్టడానికి ఒక గ్లోబల్ వేదికగా పనిచేస్తుంది. ఊబకాయం వల్ల షుగర్, హృాఎద్రోగ, కీళ్ల వ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణం అవుతుందని డాక్టర్ వేణుమాధవ్ దేశగాని వివరించారు. ఒబెసిటీ ఒక సమగ్ర వ్యాధి: ఇది జన్యు, పర్యావరణ మరియు జీవనశైలికి సంబంధించిన అంశాల ప్రభావంతో ఏర్పడుతుంది. మెటాబాలిక్ డిజార్డర్స్, శరీర కదలికలలో తగ్గుదల , జీవిత కాలం మరియు జీవన ప్రమాణాల తగ్గుదల వంటి అనేక సమస్యలతో ఒబెసిటీ అనుసంధానమై ఉంది. ఆహారం మరియు వ్యాయామం ముఖ్యమైనదైనా, తీవ్రమైన ఒబెసిటీ ( 35 /ఒ) ఉన్న వ్యక్తులు సంప్రదాయ పద్ధతుల ద్వారా స్థిరమైన బరువు తగ్గుదల సాధించడంలో సవాళ్లను ఎదుర్కొంటారు. ఇలాంటి సందర్భాల్లో, బెరియాట్రిక్ సర్జరీ వంటి వైద్య పద్ధతులు వినూత్న పరిష్కారాలను అందిస్తాయి. డాక్టర్ దేశగాని వివరిస్తూ, బేరియాట్రిక్ సర్జరీ తీవ్రమైన ఒబెసిటీ కోసం శాస్త్రీయంగా నిరూపితమైన, సమర్థవంతమైన చికిత్స. ఇది గణనీయమైన బరువు తగ్గుదలకు దోహదపడి , ఒబెసిటీకి సంబంధించిన అనేక సమస్యల నుండి ఉపశమనం లేదా మెరుగుదలను కలిగిస్తుంది అన్నారు. ప్రాముఖ్యమైన సర్జరీ పద్ధతులు: స్లీవ్ గ్యాస్ట్రెక్టమీ: కడుపు పరిమాణాన్ని తగ్గించడం ద్వారా,ఆకలి తగ్గి బరువు తగ్గేలా హార్మోనల్ మార్పులకు దోహదం చేస్తుంది. గాస్ట్రిక్ బైపాస్: జీర్ణక్రమాన్ని మార్చి, క్యాలరీ శోషణను తగ్గిస్తుంది మరియు ఆకలి హార్మోన్లను నియంత్రిస్తుంది.

# సీఎంకు కృతజ్ఞతలు!-మేరీ మాదిగ



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ఎస్సీవర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెల్పడంపై సీఎం రేవంత్రెడ్డికి మాదిగ సామాజిక వర్గం మహిళానేత మేరీ మాదిగ హర్షం వ్యక్తం చేసారు.ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ముందునుండి నేటివరకు తాము నిరంతరం పోరాటం చేసామని, నేటికి కల నిజమైందని మేరిమాదిగ తెలిపారు.రవీంద్రభారతి ప్రాంగణానికి పెద్ద ఎత్తున్న ఎంఆర్పీఎస్నేతలు తరలి వచ్చారు. అసెంబ్లీకి వెళ్ళిసీఎంను కలిసి సీఎంకు ఈమేరకు వారు కృతజ్ఞతలు తెల్పారు.సీఎం రేవంత్రెడ్డి ఎస్సీవర్గీకరణ చేసి తన చిత్తశుద్ధి నిరూపించుకున్నారని కృతజ్ఞతలు తెలిపారు.

# హిమాయత్నగర్లో వీధి దీపాల సమస్యను తీర్చాలి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ హిమాయత్నగర్ డివిజన్ అధ్యక్షులు కే. నర్సింగ్ ముదిరాజ్ గారి నాయకత్వంలో, డివిజన్లోని ముఖ్య నాయకులు వీధి దీపాల సమస్యపై జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఐఏఎస్ శివకుమార్ నాయుడు ను కలిసి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం డివిజన్లో తీవ్రంగా వేధిస్తున్న వీధిదీపాల సమస్యపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు పి ప్రసాద్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కే శ్రీధర్, నగర ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ ఏ నవీన్, జాయింట్ కన్వీనర్ నరహరి, జనరల్ సెక్రెటరీ సుధాకర్, డివిజన్ నాయకులు అభిషేక్ యాదవ్ లు పాల్గొని సమస్య తీవ్రతపై చర్చించారు. డివిజన్లో 65% వీధి దీపాలు గత మూడు నెలలుగా పనిచేయడం లేదని అన్నారు. ఇది ప్రజల భద్రతకు మరియు విద్యార్థుల రాత్ర ప్రయాణాలకు తీవ్ర సమస్యగా మారిందని ఆవేదన చెందారు. ఈ సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

సూర్య
www.suryaa.com
శనివారం
22 మార్చి 2025

# అంగన్వాడి కేంద్రాలలో నూతన బోధనా పద్ధతులు : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

✦ 9 వ పూర్వ బాల్య సంరక్షణ, విద్య విద్యపై జిల్లా స్థాయి సదస్సు. ✦ అంగన్వాడి టీచర్లు అవలంబిస్తున్న నూతన బోధనా పద్ధతుల పై చర్చ. ✦ సదస్సుకు హాజరైన జిల్లాలోని ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టుల టీచర్లు.







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాలలో నూతన బోధనా పద్ధతులను అవలంబిస్తూ పూర్వ బాల్యదశ విద్యార్థులకు సులువుగా వివిధ అంశాలలో పరిజ్ఞానం కలిగించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన తొమ్మిదవ పూర్వ బాల్య సంరక్షణ మరియు విద్య వార్షిక సదస్సు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి హాజరైనారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టుల నుంచి సుమారు 350 మంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో అంగన్వాడీ టీచర్లు అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతుల పరిశీలనను వాటి ఆధారాలు అనుభవాలను ఇతరులతో పంచుకోవడానికి, ఆయా విషయాలపై చర్చించడానికి అంగన్వాడీ టీచర్లు అందరికీ అవకాశం కల్పించాలని ఉద్దేశంతో, గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సదస్సులో చర్చించిన విషయాలు నూతన పాఠ్యప్రణాళిక అమలు చేయడంలో అంగన్వాడి టీచర్లు పాటిస్తున్న ఉత్తమమైన పద్ధతులు వాటి వలన పిల్లల అభివృద్ధిలో కలిగిన మార్పులు ఆధారంగా నూతన సిలబస్ ను, ప్రీస్కూల్ కార్యక్రమాల నిర్వహణలో అంగన్వాడీ టీచర్లు గమనించిన మార్పుల ను ఈ సదస్సులో చర్చించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పిల్లలలో జిజ్ఞాసను, సాంస్కృతిక అభివృద్ధిని పెంపొందించడానికి అంగన్వాడి టీచర్లు కల్పించిన అవకాశాలు వాటి ఫలితాలపై ఈ సదస్సులో చర్చించారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల మధ్య సమన్వయం కొరకు పాటించిన ఉత్తమ పద్ధతులు దాని ఫలితంగా పూర్వ ప్రాథమిక విద్య నిర్వహణలో, వచ్చిన మార్పులు, ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని అధిగమించడానికి అవలంబించిన పద్ధతులు అంగన్వాడీ టీచర్లు కేంద్రంలో లేనప్పుడు హెల్పర్లు పిల్లలతో కృత్యాలను నిర్వహిస్తున్న విధానం పై చర్చించారు .ఈ సందర్భంగా ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టు నుండి టీచర్లు రాసిన వ్యాసాలు నుండి ఎనిమిది టీచర్లు తమ వ్యాస రూప ప్రతిపాదనల పేపర్ ప్రజెంటేషన్ చేశారు. 18 మంది టీచర్లు పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు .నలుగురు టీచర్లు చర్చా కార్యక్రమం ద్వారా తాము అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను ఇతర టీచర్లతో పంచుకున్నారు. ఈ సదస్సు ద్వారా అంగన్వాడీ టీచర్లకు నూతన పాఠ్యప్రణాళికను సమర్థవంతంగా అమలు



చేయడంలో మెరుపులు విద్యార్థుల అభివృద్ధికి కల్పించాల్సిన అవకాశాలు మరియు హెల్పర్ల తో ఏ విధంగా సమన్వయం చేసుకోవాలి అనే విషయాలపై మంచి అవగాహన ఏర్పడింది. వీటితోపాటు ఐదు ప్రాజెక్ట్స్ నుండి టీచర్లు తయారు చేసిన మరియు అంగన్వాడీలో పిల్లలు ఉపయోగిస్తున్న మెటీరియల్ను కూడా ప్రదర్శించారు. సదస్సును ఉద్దేశించి రాష్ట్ర ఉమెన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ సెక్రెటరీ అనిత రామచంద్రన్ ఆన్లైన్ ద్వారా వర్చువల్ పద్ధతిలో తమ సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమములో ఉమెన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ ఆర్జేడి శ్రీమతి మోతి, జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి లలిత కుమారి, జిల్లాలోని సి డి పి ఓ లు, సూపర్ వైజర్స్, ఐదు ఐసిడిస్ ప్రాజెక్ట్స్ నుండి దాదాపు 350 మంది అంగన్వాడి టీచర్లు, అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ సభ్యులు , సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్యూనిటీ వర్గాల వారితో న్యాయ అవగాహన సదస్సు




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం ఈ రోజు న్యాయ సేవ సదన్ భవనం నందు, సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో వివిధ వర్గాల ప్రతినిధులకు న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ కులాలు మతాలు వారీగా వారి వారి కమ్యూనిటీ హాలు నిర్మించుకొని అందులో తగు వివాదాలు పరిష్కరించిన విధంగా పెద్దల వారి సమక్షంలో సమస్యను సామ-రస్యంగా పరిష్కరించుకోవాలి తాతనుగుణంగా కేసుల సంఖ్య పెరగకుండా చిన్న చిన్న సమస్యలను వారి వారి వర్గాలు పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా వృధా కాకుండా చూసుకోవాలన్నారు మరియు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ , వివిధ వర్గాల సంఘాల ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

## ప్రధాన ఉపాధ్యాయులు పట్లూరి లక్ష్మణ్



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రీయ గ్రామీణ సాక్షరత మిషన్ భారత్ సర్కారు వారి సహకారంతో 1వ విద్యార్థులకు బ్యాగులు పంపిణీ ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు పట్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్య బోధన చేయడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, ఉపకార వేతనాలు, లభిస్తాయి ఆయన చేరుకున్నారు ,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐస్ క్రీమ్ లో పురుగులు...

## ప్రశ్నించిన కస్టమర్పై దాడి యత్నం..




సంగారెడ్డి మేజర్ న్యూస్: చల్లదనాన్ని ఆస్వాదించాలనే ఉద్దేశంతో ఓ యువకుడు ఐస్క్రీం కొనుగోలు చేశాడు. కానీ, అది ఊహించని పరిణామాలకు దారితీసింది. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని రిలయన్స్ స్మార్ట్ పాయింట్లో జరిగిన ఈ ఘటన అందరినీ షాక్కు గురి చేసింది.

ఐస్క్రీంలో పురుగులు... సదాశివపేటకు చెందిన ఓ యువకుడు సోమవారం సాయంత్రం రిలయన్స్ స్మార్ట్ పాయింట్కు వెళ్లి ఐస్క్రీం కొనుగోలు చేశాడు. చాక్లెట్ ఫ్లేవర్ ఐస్క్రీంను తెరిచి చూడగానే అందులో పురుగులు కనబడాయి. దీంతో ఆయన షాప్ సిబ్బందిని నిలదీశాడు. తాను కొనుగోలు చేసిన ఐస్క్రీం నాసిరకం వస్తువులతో తయారైందని, దానివల్ల ప్రజారోగ్యానికి ముప్పు ఉంటుందని ప్రశ్నించాడు.

ప్రశ్నించాడని దాడికి యత్నం

యువకుడి ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన షాప్ సిబ్బంది, అతనిపైనే ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదట మాటలతో వాగ్వాదం జరిగి, తర్వాత అది హద్దు దాటింది. యువకుడిపై సిబ్బంది దాడి చేయడం షాపులోని ఇతర కస్టమర్లను ఆశ్చర్యానికి గురి చేసింది.

పోస్టు వైరల్ – అధికారుల స్పందన

ఈ ఘటనను బాధిత యువకుడు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో, అది కాసేపటికే వైరల్ అయ్యింది. సంఘటనపై స్పందించిన ప్రజలు, సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అతి పెద్ద బ్రాండ్ అయిన రిలయన్స్ స్మార్ట్లో ఇలా జరగడం ఆశ్చర్యం కలిగించే విషయమని, కస్టమర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**అధికారుల విచారణ..** ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేయడంతో, వారు విచారణ ప్రారంభించారు. సంబంధిత షాప్పై పరిశీలన చేపట్టి, నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఘటన మరోసారి నాణ్యతపై గరిష్ట జాగ్రత్త అవసరమనే విషయాన్ని నొక్కి చెబుతోంది. కస్టమర్లు కొనుగోలు చేసే ఆహార పదార్థాలను జాగ్రత్తగా పరిశీలించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# సైబర్ నేరాలు కొత్త తరహా



సంగారెడ్డి మెజర్ న్యూస్: సైబర్ నేరగాళ్లు కొత్త మోసాలకు తెరలేపుతున్నారు. తాజాగా, మున్సిపల్ అధికారులు, కమిషనర్ల పేరుతో వ్యాపారులకు కాల్స్ చేసి డబ్బులు వసూలు చేయడానికి కుట్రపన్నుతున్నారు. సంగారెడ్డి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో 100 శాతం పన్ను వసూలు చేయాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో, మున్సిపల్ సిబ్బంది ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ ప్రక్రియను వేగవంతం చేశారు. ఇదే అవకాశంగా భావించిన సైబర్ నేరగాళ్లు, సదాశివపేట పట్టణంలోని కొందరు దుకాణదారులకు ఫోన్ చేసి మోసాలకు పాల్పడే ప్రయత్నం చేశారు."నేను మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతున్నాను. మీ ట్రేడ్ లైసెన్స్ గడువు ముగిసింది. వెంటనే రెన్యువల్ చేసుకోవాలి. నేను పంపించిన ఫోన్ పే లేదా గూగుల్ పే నంబర్కు డబ్బు పంపించండి" అని నేరగాళ్లు కొన్ని వ్యాపారులకు సందేశాలు పంపి, కాల్స్ చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన మున్సిపల్ కమిషనర్ ఉమారాణి, "సైబర్ నేరగాళ్ల తీరును అందరూ గమనించాలి. అధికారిక నెంబర్ల ద్వారా మాత్రమే మున్సిపల్ కార్యాలయం సంప్రదింపు చేస్తుంది. ఎవరైనా ఇలాంటి ఫోన్ కాల్స్ వస్తే స్పందించవద్దు. మోసపోయే అవకాశం ఉంది. అనుమానాస్పద సందేశాలు, కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి" అని హెచ్చరించారు. సైబర్ నేరాల పెరుగుదల నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ఆర్థిక లావాదేవీలకు సంబంధించి అధికారిక ప్రకటనలు వచ్చిన తర్వాత మాత్రమే స్పందించాలని పోలీసులు సూచిస్తున్నారు.